

జాతీయ తెలుగు దినపత్రిక

తెహాలా

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 268 సోమవారం 2 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

ఇరాన్‌లో ఇంకా ఒకటి, రెండు లక్ష్యాలు మిగిలి ఉన్నాయన్న ట్రంప్

ట్రంప్ వ్యాఖ్యల పై తీవ్రంగా స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ భౌగోళిక పరిమితులు లేని ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరిక అమెరికా మధ్యంతర ఎన్నికల తర్వాత దాడులు జరగొచ్చన్న అంచనాలు



2

జర్మనీలో హింసాత్మకంగా మారిన జెన్-జీ నిరసనలు..

విద్య, ప్రజా సేవలపై కోతలకు వ్యతిరేకంగా యువత ఆందోళన పలు నగరాల్లో ఘర్షణలు.. వాటర్ క్యానన్లు, పెప్పర్ స్ప్రే ప్రయోగం



2

ఓట్‌చోరీ పై రాంలీలా మైదాన్‌లో పోరాటం చేస్తాం



దేశంలో ఓట్ల తొలగింపు వ్యవహారం పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. ఓట్‌చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రాంలీలా మైదాన్ వేదికగా యుద్ధం చేస్తామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 13.5 కోట్ల ఓట్లను తొలగించారని.. ముఖ్యంగా పేదల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారని ఆరోపించారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో మొత్తం 20 కోట్ల ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. - మిగతా2లో

తెలంగాణలో సన్న బియ్యం ధరల నియంత్రణకు చర్యలు



2

రకాలను బట్టి గరిష్ఠ చిల్లర ధరలను ఖరారు చేసిన ప్రభుత్వం నిర్ణీత ధరల కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక కూకట్‌పల్లిలో తనిఖీలు, నిబంధనలు ఉల్లంఘించిన వారి పై కేసులు ప్రతి దుకాణంలోనూ ధరల పట్టిక తప్పనిసరి

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ జైలుకు వెళ్తారు..



ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో ఇండి కూటమి ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ పదవి నుంచి తప్పుకుని జైలుకు వెళ్తారని ఆయన చెప్పారు. ఓట్ల చోరీ అంటే దేశ పౌరుల గొంతుకను దొంగిలించడ మేనని వివరించారు. - మిగతా2లో

హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర అండాల సేకరణ రాకెట్ బట్టబయలు

నిందితుల చెర నుంచి 43 మంది మహిళలకు విముక్తి కల్పించిన పోలీసులు ప్రధాన నిర్వాహకులతో సహా మొత్తం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాల పై లోతుగా దర్యాప్తు



2

ఆల్ ప్యానల్ ఎక్స్ఛేంజ్ నుంచి గోవా క్యాసినోల వరకు..

ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ స్కామ్‌కు సంబంధించి ముంబైలో అరెస్టు చేసిన ముఠా సూత్రధారి సాగర్ దాష్ ఈడీ విచారణలో కీలక విషయాలు వెల్లడించాడు. ఈ నెల 27న సాగర్ ను ముంబైలో అరెస్టు చేసిన ఈడీ అధికారులు మూడు రోజుల కస్టడీకి తీసుకున్నారు.

- మిగతా2లో



ఇండియా కూటమి ర్యాలీలో పాల్గొనం: సీజేపీ



2

ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఇండియా కూటమి నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొనబోమని, తాము తటస్థంగా ఉంటామని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అన్నారు. తమ సంస్థ గుర్తింపును కాపాడుకోవడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన చెప్పారు. ఇండియా కూటమి చేపట్టిన ర్యాలీలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ

ఓట్‌చోరీ పై రాంలీలా మైదాన్‌లో పోరాటం చేస్తాం

దేశంలో ఓట్ల తొలగింపు వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. ఓట్‌చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రాంలీలా మైదాన్ వేదికగా యుద్ధం చేస్తామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 13.5 కోట్ల ఓట్లను తొలగించారని.. ముఖ్యంగా పేదల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారని ఆరోపించారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో మొత్తం 20 కోట్ల ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని.. అలాంటి ఓటు హక్కును కాలరాసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. ఓట్ల తొలగింపు ద్వారా మరోసారి అధికార పీఠాన్ని దక్కించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ కుట్రలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. దేశంలోని పేదలు, సామాన్య ప్రజల ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. రాంలీలా మైదాన్‌లో నిర్వహించనున్న పోరాటానికి పెద్దఎత్తున ప్రజలు తరలిరావడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. రైళ్లు ఇవ్వకపోయినా భారీ సంఖ్యలో జనం ఢిల్లీకి చేరుకున్నారని అన్నారు. ప్రజల్లో ఓటు హక్కు పరిరక్షణపై ఉన్న చైతన్యానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని దేశవ్యాప్త సమస్యగా అభివర్ణిస్తూ.. దీనిపై రాంలీలా మైదాన్ వేదికగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం.. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండేలా చూడటం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మళ్లీ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓట్‌చోరీ అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని పిలుపునిచ్చారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ జైలుకు వెళ్తారు..

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ పదవి నుంచి తప్పుకుని జైలుకు వెళ్తారని ఆయన చెప్పారు. ఓట్ల చోరీ అంటే దేశ పౌరుల గొంతుకను దొంగిలించడమేనని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని అంతం కానివ్వబోమని, రాజ్యాంగాన్ని ధ్వంసం కానివ్వబోమని రాహుల్ స్పష్టం చేశారు. విపక్షాలు నిర్వహిస్తున్న ఈ ర్యాలీ కేవలం రాజకీయ పార్టీల గొంతుక కాదని, దేశ యువత, రైతులు, కార్మికుల గొంతుక అని అన్నారు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌కు ప్రజలు బలమైన సందేశం పంపించారని రాహుల్ గాంధీ చెప్పారు. ఎంత డబ్బు, అధికారం ఉన్నా రాజ్యాంగం కంటే ఎవరూ గొప్పవారు కాదని ఆయన వెల్లడించారు. 'దేశంలో ఏళ్ల తరబడి ఓట్ల చోరీ జరుగుతోంది. మధ్యప్రదేశ్, హరియాణా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటకలో ఈ ఓట్ల చోరీ జరిగింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఈవీఎంలు, ఓటర్ల జాబితాల ద్వారా అక్రమాలు జరిగాయి. 2024 ఎన్నికల తర్వాత 13.5 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తీసేశారు. ప్రతి ఏడుగురు ఓటర్లలో ఒకరిని ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. దేశంలోని మొత్తం ఓటర్లలో 15 శాతం మంది ఓటు హక్కు కోల్పోయారు. 2024 ఎన్నికల్లో ఎన్డీఏ, ప్రతిపక్షాల మధ్య ఓట్ల తేడా కేవలం 3 శాతమే' అని రాహుల్ పేర్కొన్నారు.

ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి అధికారం..

అనంతరం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. 'దేశంలోని విద్య, వైద్యం, సీబీఐ, ఈడీ, న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థలను ఆర్ఎస్ఎస్ తన ఆధీనంలోకి తీసుకుంది. దేశవ్యాప్తంగా రైతులకు న్యాయం జరగడం లేదు. యువతకు ఉద్యోగాలు రావడం లేదు. కార్మికులకు హక్కులూ దక్కడం లేదు. దేశ సంపద ఇద్దరు, ముగ్గురు పారిశ్రామికవేత్తల చేతుల్లోకి వెళ్తోంది. అంబానీ, అదానీ వంటి వారికి సంబంధించిన వేల కోట్ల రుణాలను కేంద్రం మాఫీ చేస్తోంది. మరోవైపు సామాన్యులను మాత్రం వేధిస్తోంది. రైతులు, విద్యార్థులు, కార్మికులు తమ కష్టానికి తగిన ఫలితం పొందే భారతదేశం కావాలి. దేశంలోని విమానాశ్రయాలు, రైల్వేలు, విద్యుత్, మౌలిక సదుపాయాలు కొద్దిమంది చేతుల్లోకి వెళ్లడాన్ని అంగీకరించబోం. నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌పై చట్ట పరమైన చర్యల కోసం పోరాడుతాం. ఓట్ల చోరీపై దేశం న్యాయం కోరుతోంది.. బాధ్యులు సమాధానం చెప్పాల్సిందే! మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌పై మాకు వ్యక్తిగత ద్వేషం లేదు' అని లోక్‌సభ ప్రతిపక్షనేత వ్యాఖ్యానించారు.

హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర అండాల సేకరణ రాకెట్ బట్టబయలు

హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున సాగుతున్న అంతర్రాష్ట్ర అండాల అక్రమ సేకరణ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి నుంచి అండాలను సేకరించి ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లకు అమ్ముకుంటున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 43 మంది మహిళలకు విముక్తి కల్పించారు. ముఠాకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. బేగంపేట్, సరూర్‌నగర్ పోలీసులు, మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ప్రకాశ్ నగర్, బేగంపేట్, ఎర్రగడ్డ, సరూర్‌నగర్, గోపాలపురం ప్రాంతాల్లోని పలు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి పేద మహిళలను ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒక్కో అండం సేకరణకు రూ. 20,000 నుంచి రూ. 30,000 వరకు ఇస్తామని ఆశ చూపి వారిని హైదరాబాద్‌కు రప్పిస్తున్నారు. ఇక్కడ అద్దె ఇళ్లలో ఉంచి, ఫెర్టిలిటీ సెంటర్లకు అనుసంధానం చేస్తున్నారు. అండాల సేకరణ కోసం మహిళలకు బలవంతంగా హార్మోన్ల ఇంజెక్షన్లు, మందులు ఇస్తున్నట్లు బాధితులు పోలీసులకు తెలిపారు. దాడుల సమయంలో పోలీసులు హార్మోన్ల ఇంజెక్షన్లు, సిరంజిలు, మాత్రలతో పాటు కీలకమైన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ రాకెట్ ప్రధాన నిర్వాహకుడిగా అమిత్ శర్మ (44), మహిళలను రిక్రూట్ చేసే సహ నిర్వాహకురాలిగా నిక్కత్ పర్వీన్ (31)తో పాటు ఏజెంట్లు, ఏఆర్‌టీ బ్యాంక్ మేనేజర్ సహా మొత్తం తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు అమిత్ శర్మ ప్రకాశ్ నగర్‌లో రూ. 50,000 అద్దె చెల్లిస్తూ రెండేళ్లుగా ఈ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు గుర్తించారు. మహిళల పేరుతో నకిలీ ఆధార్ కార్డులు, అఫిడవిట్లు, అంగీకార పత్రాలు సృష్టించి ఈ దందా నడుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ రాకెట్ వెనుక ఉన్న ఐవీఎఫ్ సెంటర్లు, ఏఆర్‌టీ బ్యాంకుల పాత్రపై కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై బేగంపేట్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లలో మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) రెగ్యులేషన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

ఆల్ ప్యానల్ ఎక్ఛేంజ్ నుంచి గోవా క్యాసినోల వరకు..

ఆల్ ప్యానల్ ఎక్ఛేంజ్(ఏపీఎక్స్) పేరిట అంతరాష్ట్ర బెట్టింగ్ నిర్వహించిన సాగర్ దాష్ ముఠా మోసపూరితంగా సంపాదించిన సొమ్ము మొత్తాన్ని జూబ్లిహిల్స్ మెర్కంటైల్ కో ఆపరేటివ్ బ్యాంకులోని మ్యూల్ ఖాతాల ద్వారా మళ్లించారని అధికారులు గుర్తించారు. ఈ మ్యూల్ ఖాతాల నుంచి వివిధ షెల్ కంపెనీలకు డబ్బు బదిలీ చేశారని, తర్వాత బెంగళూరులోని నాగరభావి క్రెడిట్ కో ఆపరేటివ్ సోసైటీ నోడల్ అకౌంట్‌లోకి నిధులు చేరాయని గుర్తించారు. ఈ ఖాతాను సాగర్ స్థాపించిన ఆర్మ్‌స్ట్రాంగ్ ఎక్ఛేంజ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట నిర్వహిస్తున్నారని, నాగరభావి సొసైటీకి సంబంధించిన కేవైసీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు ఉపయోగించి సాగర్ క్రిప్టో ఖాతా తెరిచాడని ఈడీ అధికారులు తెలిపారు. ఈ కోఆపరేటివ్ సొసైటీ ఖాతా ద్వారా వందల కోట్ల రూపాయలు తరలించారని, ఇదంతా అక్రమ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా వచ్చిన డబ్బు అని ఈడీ అధికారులు వివరించారు.

దేశవ్యాప్తంగా 20 చోట్ల ఈడీ అధికారుల సోదాలు

ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్‌లో నమోదైన 3ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు అక్టోబరు 13న పూణే, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, సూరత్ సహా దేశవ్యాప్తంగా 20చోట్ల సోదాలు నిర్వహించారు. పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకుని, బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 9కోట్లు ఫ్రీజ్ చేశారు. ఇప్పటికే పేమెంట్ గేట్‌వేలకు సంబంధించి అడ్‌సమ్ ఫిన్‌టెక్ సీఈఓ రామ్ యు రాంధానిని ఈడీ అధికారులు అరెస్టు చేశారు. వాస్తవానికి ఐ పైసా అనే సొంత పేమెంట్ గేట్‌వే నిర్వహిస్తున్న రాంధాని 200 షెల్ కంపెనీలను దీనికి అనుసంధానం చేసి డబ్బు లేయర్లు సృష్టించినట్లు అధికారులు గుర్తించారు. ఈనెల 18న ఈడీ జరిపిన సోదాల్లో ముంబై, పూణే, సూరత్, బెంగళూరులోని 75 బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 15కోట్ల మొత్తాన్ని ఫ్రీజ్ చేశారు. ముస్లిం కో ఆపరేటివ్ బ్యాంకు(ఎంసీబీ)లోని ఒక ఖాతా ద్వారా రూ. 150కోట్లు, ఏపీఎంసీ మ్యూల్ ఖాతాల ద్వారా రూ. 182కోట్లు విత్‌డ్రా చేశారని ఈడీ అధికారులు గుర్తించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా వచ్చిన డబ్బు ముందుగా మ్యూల్ ఖాతాల ద్వారా జూబ్లీహిల్స్ మెర్కంటైల్ బ్యాంకుకు, అక్కడి నుంచి బెంగళూరు కో ఆపరేటివ్ సోసైటీకి, అక్కడి నుంచి పూణే ఫిన్‌టెక్ కంపెనీకి, దాని నుంచి 200 షెల్ కంపెనీలకు, చివరకు గోవా క్యాసినోలకు చేరి క్రిప్టో కరెన్సీగా మారిందని అధికారులు గుర్తించారు. గోవా క్యాసినోలకు రూ. 900కోట్లు చేరాయని, అందులో రూ. 200కోట్లు అధికారికంగా, రూ. 700కోట్లు అనధికారికంగా ఇచ్చిన విషయం ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. ఏపీఎక్స్‌తో పాటు విచారణలో బయటపడిన ఎంజీఎం91 బెట్టింగ్ యాప్‌ల వెనుక సముందర్ సింగ్ రాథోడ్, ముఖేష్ జైన్‌ల పాత్ర ఉన్నట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు.

ఇండియా కూటమి ర్యాలీలో పాల్గొనం: సీజేపీ

తమ సంస్థ గుర్తింపును కాపాడుకోవడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన చెప్పారు. ఇండియా కూటమి చేపట్టిన ర్యాలీలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీని దీప్కే కలిశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా ఇటీవలే జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన సీజేపీ ఆందోళనలకు మద్దతు ఇచ్చినందుకు మమతకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. అలాగే తమ పార్టీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాను పోలీసులు అరెస్టు చేసినపుడు కూడా మమత తమ వెంట ఉన్నారని తెలిపారు. కాగా.. రామ్ లీలా మైదానంలో ఇండియా కూటమి చేస్తున్న ర్యాలీపై మాట్లాడుతూ.. ర్యాలీకి మద్దతు తెలుపుతున్నామని దీప్కే వెల్లడించారు. అయితే, ఆ ప్రదర్శనలో తాము పాల్గొనబోమని చెప్పారు. 'సీజేపీ అనేది ఒక స్వతంత్ర సంస్థ. మేము మా గుర్తింపును కాపాడుకోవాలనుకుంటున్నాం. అదే సమయంలో ఇండియా కూటమి ర్యాలీకి మేము మద్దతు తెలుపుతున్నాం. అంతేకాకుండా ఓట్ చోరీపై పోరాడే ఏ పార్టీకైనా మేము మద్దతు ఇస్తాం' అని దీప్కే వ్యాఖ్యానించారు.

దీప్కే పై మమత ప్రశంసలు

ఎన్నికల సంఘం, సర్ అక్రమాలపై అభిజీత్ దీప్కే, సీజేపీ నేతలు చేస్తున్న పోరాటం అభినందనీయమని మమతా బెనర్జీ అన్నారు. మీడియాతో ఆమె మాట్లాడారు. ఇండియా కూటమి ర్యాలీకి సీజేపీ నేతలు వారి పూర్తి మద్దతు తెలిపారని, ఆ ర్యాలీకి సంఘీభావం ప్రకటించారని ఆమె వెల్లడించారు. వారిని చూస్తే తనకు గర్వంగా ఉందన్నారు. ప్రస్తుత ఉద్యమానికి వారే మార్గదర్శకులు, వ్యవస్థాపకులు అని కొనియాడారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా పట్టు వదలకుండా పోరాడుతున్నారని చెప్పారు. బెంగాల్‌లోనూ అలాంటి కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు బెంగాల్‌కు రావాలని వారిని ఆమె ఆహ్వానించారు.

తెలంగాణలో సన్న బియ్యం ధరల నియంత్రణకు చర్యలు

తెలంగాణలో సన్న బియ్యం ధరల పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. మిల్లర్లు, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి, అక్రమ నిల్వల ద్వారా ధరలను పెంచుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ రంగంలోకి దిగింది. వినియోగదారులపై అదనపు భారం పడకుండా వివిధ రకాల సన్న బియ్యంపై గరిష్ఠ చిల్లర ధరలను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. శనివారం మిల్లర్లు, వ్యాపారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ధరలను ఖరారు చేశారు. తాజా నిర్ణయం ప్రకారం.. బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యం కిలోకు గరిష్ఠంగా రూ. 66, తెలంగాణ సోనా, ఆర్ఎన్ఆర్ రకం రూ. 74, అలాగే హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకాలను రూ. 79 మించి విక్రయించకూడదు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధరల పట్టికను ప్రతి దుకాణంలోనూ వినియోగదారులకు కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల మార్కెట్‌లో నాణ్యమైన సన్నబియ్యం కిలో రూ. 75 నుంచి రూ. 95 వరకు విక్రయిస్తున్న నేపథ్యంలో, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో తూకంలో తేడాలు, ఎంఆర్‌పీ స్టిక్కర్ల ట్యాంపరింగ్ వంటి ఉల్లంఘనలపై ఆరు కేసులు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 420తో పాటు నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

ఇరాన్‌లో ఇంకా ఒకటి, రెండు లక్ష్యాలు మిగిలి ఉన్నాయన్న ట్రంప్

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. ఇరాన్‌లో ఇంకా ఒకటి రెండు లక్ష్యాలను ఛేదించాల్సి ఉందని, ఆ పనిని కేవలం 10 నిమిషాల్లోనే పూర్తి చేయగలమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ తీవ్రంగా స్పందించారు. ఎలాంటి దుందుడుకు చర్యకైనా తక్షణమే, భౌగోళిక పరిమితులు లేకుండా బదులిస్తామని హెచ్చరించారు. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. శనివారం ఫ్లోరిడాలోని తన నివాసంలో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. "మేము వారి అణు సామర్థ్యాన్ని దెబ్బతీశాం. ఇంకా ఒకటి లేదా రెండు సైట్లను చూసుకోవాలి. పికాక్స్ మౌంటెయిన్ అనే ప్రాంతం ఉంది, దాన్ని చాలా వేగంగా పూర్తి చేయవచ్చు" అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ వారంలోనే దాడి ఉంటుందా? అని ఓ విలేకరి అడగ్గా.. "అలాంటి మూర్ఖపు ప్రశ్న ఎందుకు అడుగుతారు? ఒకవేళ నేను దాడి చేస్తే మీకు చెబుతానా?" అని ఆయన ప్రశ్నించారు. ఇరాన్‌తో చర్చలు బాగానే సాగుతున్నా, వారు నమ్మదగిన వారు కాదని అన్నారు. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ తన సైనిక కమాండర్లతో సమావేశమయ్యారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఇది ఆయన సైనిక అధికారులతో జరిపిన మొదటి అధికారిక సమావేశం. "ఏ స్థాయి లేదా ఏ రకమైన బెదిరింపైనా సరే.. తక్షణ, ప్రభావవంతమైన, భౌగోళిక పరిమితులు లేని ప్రతిస్పందన ఇవ్వాలి" అని ఆయన ఆదేశించినట్టు తెలుస్తోంది. అమెరికా-జియోనిస్ట్ శత్రువుకు చెందిన అన్ని రకాల ఆస్తులను లక్ష్యాల జాబితాలో చేర్చాలని కూడా ఆయన సూచించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన తర్వాత ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. జూన్‌లో ఓ ఒప్పందం కుదిరినప్పటికీ అది విఫలమైంది. నవంబర్ 3న అమెరికా మధ్యంతర ఎన్నికలు ముగిశాక కొత్త దాడులు జరగవచ్చని కొన్ని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. స్వల్పకాలిక, తీవ్రమైన సైనిక చర్యకు సిద్ధంగా ఉండాలని అమెరికా తమ గల్ఫ్ మిత్రదేశాలను హెచ్చరించినట్టు తెలిసింది. కాగా, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ.. ఇరాన్‌పై దాడి విషయంలో అధ్యక్షుడు ట్రంప్ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, అయితే సైనిక లక్ష్యాలను సాధించగల సామర్థ్యం తమకు ఉందని వ్యాఖ్యానించారు.

జర్మనీలో హింసాత్మకంగా మారిన జెన్-జీ నిరసనలు..

జర్మనీలో యువత చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. 'జెన్ జెడ్ రెగెల్ట్' పేరుతో శనివారం రాత్రి జరిగిన ఆందోళనల్లో పలు నగరాల్లో ఘర్షణలు చెలరేగాయి. ముఖ్యంగా ఫ్రాంక్‌ఫర్ట్ నగరంలో పరిస్థితి అదుపుతప్పింది. ఆందోళనకారులు దుకాణాలను దోపిడీ చేయడంతో పాటు, పోలీసులపై మోలోటోవ్ కాక్‌టెయిల్స్‌తో దాడులకు పాల్పడ్డారు. విద్యా రంగంలో నిధుల కోత, పెరుగుతున్న జీవన వ్యయం, ప్రజా సేవల క్షీణత, తప్పనిసరి సైనిక సేవ వంటి అంశాలపై యువత తమ గళాన్ని వినిపించారు. ఈ నిరసనలు బెర్లిన్, ఫ్రాంక్‌ఫర్ట్, మ్యూనిచ్ సహా దేశవ్యాప్తంగా 34 నగరాల్లో జరిగాయి. వేలాది మంది యువతీ యువకులు వీధుల్లోకి వచ్చి తమ ఆందోళనను వ్యక్తం చేశారు. అయితే, ఫ్రాంక్‌ఫర్ట్‌లో నిరసనలు హింసా రూపం దాల్చాయి. నగర కేంద్రంలోని రెండు దుకాణాలను ఆందోళనకారులు లూటీ చేశారు. అనేక దుకాణాల కిటికీలను పగలగొట్టారు. ఒక ఆయుధాల దుకాణంపై కూడా దాడికి యత్నించగా, పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఆందోళనకారులు పోలీసులపై రాళ్లు, సీసాలు, మోలోటోవ్ కాక్‌టెయిల్స్ విసరడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు జీల్ షాపింగ్ వీధిని మూసివేసి, నగర కేంద్రాన్ని ఖాళీ చేయాలని హెచ్చరికలు జారీ చేశారు. హ్యాంబర్గ్‌లో ఆందోళనకారులు బారికేడ్లను తగులబెట్టగా, కొలోన్, బెర్లిన్ నగరాల్లో కూడా ఘర్షణలు నమోదయ్యాయి. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు వాటర్ క్యానన్లు, పెప్పర్ స్ప్రే ప్రయోగించారు. ఈ ఘర్షణల్లో పలువురు పోలీసులు గాయపడగా, అనేక మంది నిరసనకారులను అరెస్టు చేశారు. "మేము శాంతి, స్వేచ్ఛ కోసం పోరాడుతున్నాం. యుద్ధం, బలవంతం కోసం కాదు" అని నిరసన నిర్వాహకురాలు లినా ఫ్రెడ్రిక్ తెలిపారు. విద్య, ఆరోగ్య రంగాలకు మరిన్ని నిధులు కేటాయించాలని, తప్పనిసరి సైనిక సేవను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

సంపాదకీయం

మదరాసు తెలుగు బావుటా అమరజీవి స్మారక భవనం



మద్రాసు నగరంలో మైలాపూర్‌లోని లజ్ కార్నర్ సమీపాన, రాయపేట హైరోడ్‌లో గల 126వ నెంబరు ఇంట్లో ఆంధ్రరాష్ట్ర సాధనకై పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష చేశారు. 1952 అక్టోబర్ 19న ప్రారంభించిన దీక్ష 58వ రోజున... డిసెంబర్ 15 రాత్రి 11 గంటల 20 నిమిషాలకు తనువు చాలించారు. ఫలితంగా 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. 1953 అక్టోబర్ 1న ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత... పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన స్థలం ఉన్న ఇంటిని కొనుగోలు చేయాలని నిర్ణయించారు. అయితే ఏడాది లోపే ప్రకాశం ప్రభుత్వం పడిపోవడంతో అది అక్కడితోనే ఆగిపోయింది. 1956 నవంబర్ 1న భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాట్లలో భాగంగా కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలతో పాటు నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపుదిద్దుకుంది. బులుసు సాంబమూర్తి, తెన్నేటి విశ్వనాథం పూనికతో నీలం సంజీవరెడ్డి ప్రభుత్వం పొట్టి శ్రీరాములు ప్రాయోపవేశం చేసిన ఇంటిని కొనుగోలు చేసిందిఈ ఇంటిలోనే 'పొట్టి శ్రీరాములు మిషన్' కార్యక్రమాలు నిర్వహించేవారు. 1958లో దీనిని 'పొట్టి శ్రీరాములు ట్రస్ట్ సమితి'గా మార్చారు. ప్రకాశం పంతులుకు కొంతకాలం కార్యదర్శిగా పనిచేసిన వై.ఎస్ శాస్త్రికి ఈ కార్యక్రమాల బాధ్యతను అప్పజెప్పారు. ఒకవైపు స్వాతంత్ర్యం రావడం, మరోవైపు భాష ఆధారంగా తెలుగు రాష్ట్రం ఏర్పడటంతో చాలా విలువైన కార్యక్రమాలు అక్కడ సాగాయి. 1964 ఏప్రిల్ 19న పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరించారు. ఆ భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. అక్కడ క్రమం తప్పకుండా సాహిత్య, సాంస్కృతిక సమావేశాలు జరిగేవి. ప్రముఖ పాత్రికేయులు బి.ఎస్.ఆర్.కృష్ణ ద్వారా అమరజీవి స్మారక కేంద్రం పరిస్థితి తెలుసుకున్న అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎంతో చలించి, 20 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఒకవైపు ధరలు పెరగడం, మరోవైపు పెద్ద భవనం కావాలనే ఆలోచన రావడంతో ఆ 20 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా మారింది. 2000 అక్టోబర్ 2న భవన పునర్నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. దాచి ఉంచిన సొమ్ము సరిపోకపోయినా ఎల్ అండ్ టీ రామకృష్ణ తోడ్పాటుతో మూడంతస్తుల భవనం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ అప్పటి గవర్నర్ డా. సి.రంగరాజన్ పునర్నిర్మాణమైన భవనాన్ని 2001 నవంబర్ 18న ప్రారంభించారు. క్రింది అంతస్తులో పొట్టి శ్రీరాములు కన్నుమూసిన చోట నెలకొని ఉన్న విగ్రహంతో పాటు ఎంతోమంది తెలుగు ప్రముఖుల ఫొటోలు అక్కడ ఉన్నాయి. మొదటి అంతస్తులో చక్కని సమావేశ మందిరంతో పాటు రెండో అంతస్తులో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. కొత్త జవసత్వాలు పుంజుకోవడంతో కార్యక్రమాలు అద్భుతంగా సాగాయి. 2015 తర్వాత మండలి బుద్ధప్రసాద్ చొరవతో ప్రక్షాళన మొదలై, ప్రభుత్వ యాజమాన్యంలో కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ యాజమాన్యంలో సాగే ఈ సంస్థకు ఏడేళ్ల క్రితం అంటే 2018--20 మధ్య రెండు విడతలుగా ప్రభుత్వ నిధులు వచ్చి ఆగిపోయాయి. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసిన ఆ స్థలం... చెన్నైలో పర్యటించే ప్రతి తెలుగు ప్రముఖుడు వెళ్లి దర్శించుకుని వచ్చేలా ఉండాలి. గత సంవత్సరం ఈ భవనానికి 'త్యాగ భవనం' అని నామకరణం చేస్తున్నట్టు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు ఒకసారి వెళ్లి వచ్చి, పెద్ద ఎత్తున కార్యక్రమాలు రూపొందేలా చూడాలి. ఇది మద్రాసులోనే కీలకమైన పర్యాటక స్థలంగా మారాలి.అలాగే ఆంధ్రప్రదేశ్ విద్యార్థినీ విద్యార్థులు పొట్టి శ్రీరాములు గురించి పూర్తిగా తెలుసుకునే రీతిలో పాఠ్యాంశాలు మార్పు చేయాలి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పక్షాన పొట్టి శ్రీరాములు త్యాగపూరిత జీవితం స్ఫూర్తిమంతమైన సినిమాగా రూపొందాలి. తర్వాత అది ఇతర దక్షిణాది భాషలతో పాటు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లోకి అనువాదం కావాలి. ఈ సినిమా ద్వారా సామాన్య ప్రజలు పొట్టి శ్రీరాములు త్యాగమయమైన జీవితాన్ని తెలుసుకోవాలి. ప్రస్తుతం 15,000 గ్రంథాలతో ఉన్న లైబ్రరీ మరింత ప్రవర్ధమానమవ్వాలన్నా, నిత్యం పర్యాటకులు చూడటానికి అనువుగా మారాలన్నా, ఇంకా ఆ మందిరంలో కార్యక్రమాలు చురుకుగా జరగాలన్నా నిర్వహణకు పూర్తిస్థాయి ఉద్యోగి అవసరం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయాలి.

బస్తీ దావఖానాలో వైద్య సిబ్బంది లేరాయే పేద ప్రజలకు వైద్యం కరువాయే జనసేన నాయకులు: కొల్లా శంకర్

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 1

కెపిహెచ్‌బి 4వ ఫేజ్ బస్తీ దవాఖానలో ఎదురవుతున్న తీవ్ర ఆరోగ్య సమస్యలు, వైద్య సేవల లోపంపై స్థానిక ప్రజలు మరియు జనసేన నాయకులు ఆళ్ల నరేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేడు కూకట్‌పల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్ కొల్లా శంకర్, జనసైనికులతో కలిసి బస్తీ దవాఖానను నేరుగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా దవాఖానలోని సిబ్బందితో మాట్లాడి అక్కడ ఉన్న పరిస్థితులను ఆరా తీశారు. గత 4 నెలలుగా దవాఖానలో డాక్టర్ లేకపోవడం, అలాగే సబ్ నర్స్ కూడా అందుబాటులో లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. ఈ సందర్భంగా



కొల్లా శంకర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించాల్సిన బస్తీ దవాఖానలో గత నాలుగు నెలలుగా వైద్యులు లేకపోవడం, అత్యవసర పరిస్థితిలో ప్రథమ చికిత్స చేసే స్థాయి సిబ్బంది కూడా లేకపోవడం విచారకరమని తెలియజేసారు. వైద్య వృత్తిపై అవగాహన లేని ఒక మహిళను దావఖానాలో సహాయ సిబ్బందిగా పెట్టుకోవడం బాధాకరమని తెలియజేసారు. పేద ప్రజల ఆరోగ్య విషయంలో అధికారులు చూపిస్తున్న నిర్లక్ష్యంపై ఆగ్రహిస్తూ అధికారులు తక్షణమే స్పందించి కెపిహెచ్‌బి 4వ ఫేజ్ బస్తీ దవాఖానకు పూర్తి స్థాయి డాక్టర్‌ను మరియు సబ్ నర్స్‌ను నియమించి, ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తేకపోతే జనసేన పార్టీ తరఫున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాస్ గోవింద, పాదం సూర్య, నీరజ్ కుమార్, గోపికృష్ణ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలకు రక్షణ ఏది? రహదారి అభివృద్ధిపై కర్రెడ్ల నరేందర్ రెడ్డి ఆగ్రహం

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 1ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

రంగారెడ్డి జిల్లా:కొత్తపేట నుంచి కేశంపేట్‌కు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా అధ్వానంగా మారి వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమించిందని బీజేపీ సీనియర్ నాయకుడు కర్రెడ్ల నరేందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ రహదారిపై ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి సమస్యను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమని విమర్శించారు.గత నాయకులు తమ స్వార్థం కోసం పనిచేస్తే,ప్రస్తుత పాలకులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారా? అని ప్రశ్నించారు. ప్రజలకు సురక్షితమైన రహదారులు కల్పించడం పాలకుల కనీస బాధ్యత అని స్పష్టం చేశారు.కొత్తపేట--కేశంపేట్ రహదారిపై నిత్యం ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం,ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే ప్రజలతో పాటు రైతులు ఎరువుల దుకాణాలకు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు.ఇంతటి ప్రాధాన్యత కలిగిన రహదారిని నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ప్రజల ఇబ్బందులను గుర్తించి కొత్తపేట--కేశంపేట్ రహదారిని డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు తక్షణమే పనులు ప్రారంభించాలని డిమాండ్



చేశారు.సమస్యను వెంటనే పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి పాలకులకు తగిన గుణపాఠం చెబుతామని కర్రెడ్ల నరేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్ కేశంపేట మండల్ జనరల్ సెక్రెటరీ కల్వకోలు తిరుపతి యువ నాయకులు వేణుగోపాల్

మతం పేరుతో విద్వేషాలకు అడ్డుకట్ట.. మానవత్వమే ఉమ్మడి సందేశం!

హైదరాబాద్, నవంబర్ 1:

మతం మనుషులను విడదీయడానికి కాదు, మానవత్వంతో ఒక్కటి చేయడానికి అనే సందేశంతో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 'బియాండ్ ది డివైడ్' సర్వమత సదస్సు శనివారం జరిగింది. జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో చిల్కూర్ బాలాజీ అర్చకులు సి.ఎస్. రంగరాజన్, ఫాదర్ సమల మరియన్న మైఖేల్, సర్దార్ సజన్ సింగ్, భిక్కు బుద్ధపాల, గోస్వామి సుశీల్ జీ మహారాజ్, రిటైర్డ్ ఫ్రూ రోహిదాస్ వాఘుమారే, ప్రొఫెసర్ సలీమ్ ఇంజనీర్ పాల్గొన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ బలమని, విద్వేషాలకు సంభాషణ, అపార్థాలకు అవగాహన, విభేదాలకు పరస్పర గౌరవమే సమాధానమని ప్రముఖులు పిలుపునిచ్చారు. ప్రేమ, కరుణ, సేవ, సహజీవన విలువలతోనే శాంతి సాధ్యమని చాటిచెప్పారు.



రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఫయాజ్ ఎన్నిక!

కోదాడ ,నవంబర్ 1(తెహల్ కా న్యూస్)



తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సూర్యాపేట జిల్లా ,కోదాడ పట్టణానికి చెందిన ఎస్.కె ఫయాజ్ ఎన్నికైనారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్ల సంక్షేమ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో , డీలర్ల సమస్య పరిష్కారం కోసం నిరంతరము కృషి చేస్తానని ఫయాజ్ అన్నారు

రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

-మాడ్గులపల్లి మండల కేంద్రములో ఎడ్ల బండ్లతో ర్యాలీ.

మాడ్గులపల్లి//నల్గొండ//నవంబర్ 1:(తెహల్ కా న్యూస):-

రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మాడ్గులపల్లి మండల కేంద్రములో ఆదివారం ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల పురిటి గడ్డ నల్లగొండలో మొట్టమొదటి సారిగా అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) 36వ రైతు సంఘం జాతీయ మహాసభలు 2026 నవంబర్ 15, 16, 17, 18 తేదీలలో జరుగుతున్నాయన్నారు.నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ ప్రదర్శన మరియు నల్లగొండ ఎన్జీ కళాశాల గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మహాసభలకు దేశ నలుమూలల నుండి 1500 మంది కాకలుతీరిన రైతు ఉద్యమ నేతలు ప్రతినిధులుగా వస్తున్నారని తెలిపారు. ఈ సభలో ప్రధానంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నదన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే రైతు సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషన్స్, సెమినార్స్‌లలో వ్యవసాయ శాస్త్రవేత్తలతోపాటు వ్యవసాయరంగంపై అవగాహన కలిగిన అనేక మంది మేధావులు పాల్గొంటారు. ఇటీవల అమెరికా – భారత్ చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దేశ స్వాతంత్రాన్ని, సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉన్నది. దీనికి వ్యతిరేకంగా వ్యవసాయరంగం రక్షణ కోసం ఎఐకెయస్ నిరంతర ఉద్యమాలను కొనసాగిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా రద్దయ్యే వరకు జరిగిన



సమరశీల పోరాటంలో ఎఐకెయస్ కీలక పాత్ర పోషించింది. ఢిల్లీ రైతు ఉద్యమాన్ని విరమింపచేసే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఐక్య పోరాటాలు నడుపుతున్నది. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ ప్రయివేటీకరణకు, వ్యవసాయ రంగ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా రైతులను సమీకరించి పోరాటాలను ఎఐకెయస్ చేస్తున్నది. రైతు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం పార్లమెంటులో చేయాలని పోరాడుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో బీడుభూములకు సాగునీరందించే ప్రాజెక్టుల కోసం, పోడు భూములకు పట్టాలు, కౌలు రైతులకు న్యాయం చేయాలని, పంట రుణాలు, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సరఫరా, నేటికి రుణ మాఫీ అమలు కాని రైతులకు వెంటనే చేయాలని, పెండింగ్ రైతు భరోసా నిధులను ఇవ్వాలని, వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ప్రకటించిన వాగ్దానాల అమలుకై అనేక రకాల ఆందోళనలను చేస్తున్నాము. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను స్థాపించాలని కోరుతున్నాము. ముఖ్యంగా నల్లగొండ జిల్లాకు ప్రాణప్రదమైన ఎస్ఎల్‌బిసి సొరంగం పనులను త్వరగా పూర్తి చేయాలని, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా దేవరకొండ, మునుగోడ్ ప్రాంతాలకు సాగునీరందించాలని, మూసీ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో ఆధునీకరణ కోసం పలు రకాల ఆందోళనలను చేయడం జరుగుతుంది. మూసీనదిపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టి కరువు కాటకాలలో నీటి నిల్వలు పెంచటానికి ప్రభుత్వంపై వత్తిడి తేవడానికి కృషి చేస్తున్నది.అంతే కాకుండా జిల్లాలో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే చిన్న నీటి పథకాల పూర్తికి రైతుసంఘం పోరాడుతున్నది. సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టులను ఆధునీకరించి ప్రభుత్వమే నిర్వహించాలని వత్తిడి చేస్తున్నాము. సాగర్, మూసీ డ్యామ్‌లలో పేరుకుపోయిన పూడికను తొలగించుటకు సంఘం పోరాడుతున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పుల్లెంల శ్రీకర్, దేవి రెడ్డి మల్లారెడ్డి, బూపతి రెడ్డి, నారాయణ రెడ్డి, జూకూరి నాగయ్య, చారి, పతాని శ్రీను, మేడం రవి తదితరులు పాల్గొన్నారు.

ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలో రాంలీలా మైదానంలో నిర్వహించిన కాంగ్రెస్ సమరభేరిలో పాల్గొన్న పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 1

ఓట్ల దొంగ సీఈసీ జ్ఞానేష్ కుమార్ పై న్యాయ విచారణ చేపట్టాలని, దేశంలోని ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. న్యూఢిల్లీ: దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు పవిత్రతను కాపాడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కదం తొక్కి కేంద్రానికి కనువిప్పు కలిగేలా ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో నిర్వహించిన ఓట్ చోరీ వ్యతిరేక కార్యక్రమంలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సంఘీభావం తెలిపిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశంలో బిజెపి అక్రమార్గంలో మళ్ళీ



అధికార పగ్గాలు చేపట్టాలని అడ్డదారులను ఎంచుకుందని, సార్ ప్రక్రియ పేరుతో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా అర్హులైన కోట్లాది ఓటర్ల పేర్ల తొలగిస్తూ ప్రజల హక్కులను హరించేలా చేస్తుంది అని అన్నారు. ప్రజల ఓటు హక్కు భంగం కలగకుండా కాపాడాల్సిన కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ కేంద్ర ప్రభుత్వం కుట్రలో భాగమయ్యారు అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి ఓటుకు సమాన విలువ ఉండాలని, ఓటర్ల జాబితాల్లో అక్రమాలకు తావు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రజల తీర్పే ప్రజాస్వామ్యానికి పునాది అని, ఆ తీర్పును గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు. ఓటు హక్కు పరిరక్షణ, రాజ్యాంగ విలువల బలోపేతం కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాంలీలా మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఏ, బి బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, తూము వేణు, మాజీ పట్టణ అధ్యక్షులు సతీష్ రెడ్డి, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రమాదేవి, సంధ్య, సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, కృష్ణ రాజ్ పుత్, సుంకన్న, తమ్మినేని ప్రవీణ్, విట్టల్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

మల్కాజ్‌గిరి టాస్క్ ఫోర్స్, బేగంపేట్ పోలీసులు మరియు సరూర్‌నగర్ ఎస్ఓటి సమన్వయంతో అక్రమ మానవ అండదాన రాకెట్‌పై ఉక్కు చర్య

-అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

-హైదరాబాద్ ఐవీఎఫ్ అండదాన రాకెట్: 48 మంది మహిళలు రక్షించబడ్డారు, 8 మంది అరెస్టు

-హైదరాబాద్ ఐవీఎఫ్ అండదాన రాకెట్‌పై పోలీసులు మరియు ఫెర్టిలిటీ క్లినిక్‌ల భాగస్వామ్యంతో దర్యాప్తు

నవంబర్ 1, 2026





నగరవ్యాప్తంగా 23 ఐవీఎఫ్ కేంద్రాలతో సంబంధం ఉన్న ఒక అనుమానిత అండదాన రాకెట్‌లో హైదరాబాద్ పోలీసులు 48 మంది మహిళలను రక్షించి, ఎనిమిది మంది అనుమానిత ఏజెంట్లను అరెస్టు చేశారు. మహిళలను వాణిజ్యపరంగా దోపిడీ చేశారా మరియు సరైన వైద్య పర్యవేక్షణ లేకుండా ప్రక్రియలకు గురిచేశారా అనే కోణంలో దర్యాప్తు అధికారులు విచారణ జరుపుతున్నారు. ప్రకాష్ నగర్, బేగంపేట్, ఎర్రగడ్డ, సరూర్‌నగర్ మరియు గోపాల్‌పురం సహా పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించిన అనంతరం మల్కాజ్‌గిరి కమిషనరేట్ పోలీసులు ఈ అరెస్టులు చేశారు. నిందితులుగా అమిత్ శర్మ, నిఖత్ పర్వీన్, రేష్మా ఖటూన్, మేఘవత్ శ్రీనివాస్, జె ప్రదీప్, ఎస్.కె. పర్వీన్, విజయ్ భగవా రావు సలుంకే మరియు పంకజ్ సోనిలను గుర్తించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన, బేగంపేట్‌లో నివసిస్తున్న శర్మను పోలీసులు ప్రధాన నిందితుడిగా గుర్తించారు. 2025లో వెలుగులోకి వచ్చిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కూడా సోని నిందితుడిగా ఉన్నారు. అండదానం కోసం మహిళలను ఎలా ఎంపిక చేసుకుంటున్నారు, మరియు ఈ ప్రక్రియలను ఏర్పాటు చేయడంలో పాలుపంచుకున్న ఏజెంట్లు, మధ్యవర్తులను ఫెర్టిలిటీ సెంటర్లు ఎలా పర్యవేక్షిస్తున్నాయి అనే విషయాలపై ఈ తాజా దర్యాప్తు మళ్లీ పరిశీలనను రేకెత్తించింది. దర్యాప్తు అధికారుల ప్రకారం, త్వరగా డబ్బు చెల్లిస్తామని హామీ ఇచ్చి పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర మరియు ఉత్తర ప్రదేశ్ నుండి మహిళలను తీసుకువచ్చారు. ఏజెంట్లు ఏర్పాటు చేసిన ప్రైవేట్ హాస్టళ్లలో వారికి వసతి కల్పించి, అండ సేకరణ ప్రక్రియల కోసం ఐవీఎఫ్ కేంద్రాలకు తీసుకెళ్లారు. ఒక్కో మహిళకు రూ. 20,000 నుంచి రూ. 30,000 వరకు చెల్లించినట్లు పోలీసులు తెలిపారు. మహిళలను నియమించడం, వారికి వసతి ఏర్పాటు చేయడం, ఐవీఎఫ్ కేంద్రాలతో సమన్వయం చేసుకోవడం వంటి పలు పాత్రల్లో నిందితులు పాలుపంచుకున్నారని పోలీసులు తెలిపారు. ఏజెంట్ల ద్వారా మహిళలను నియమించారని, వారిని వాణిజ్యపరంగా అండదానం కోసం వాడుకుంటున్నారని ఆ కేంద్రాలకు ముందే తెలుసా లేదా అనే విషయాన్ని దర్యాప్తు అధికారులు ఇప్పుడు పరిశీలిస్తున్నారు. కొందరు మహిళలు పదేపదే అండాలను సేకరించుకున్నారా అనే విషయాన్ని కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. సోదాల సమయంలో అధికారులు హుమోగ్ హెచ్‌పి ఇంజెక్షన్ల సీసాలు, ఒక సిరంజి, రెండు సూదులు, ప్రిమోల్యూట్, మెప్రేట్ మాత్రలు మరియు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి తెలిపారు. అధికారిక వైద్య పర్యవేక్షణ లేకపోవడం, బయోమెడికల్ వ్యర్థాలను పారవేసేందుకు ఏర్పాట్లు లేకపోవడంపై కూడా ఈ తనిఖీలో ఆందోళనలు వ్యక్తమయ్యాయని పోలీసు ప్రకటనలో పేర్కొన్నారు. రక్షించబడిన మహిళల్లో కొందరు, ప్రతిపాదిత అండాల సేకరణ ప్రక్రియలలో భాగంగా తాము హార్మోన్ల ఇంజెక్షన్లు, మందులు తీసుకున్నామని దర్యాప్తు అధికారులకు తెలిపారు. వైద్య సామగ్రిని స్వాధీనం చేసుకోవడం, పర్యవేక్షణపై వ్యక్తమైన ఆందోళనల కారణంగా, ఈ ప్రక్రియలకు అవసరమైన వైద్య నియమావళిని పాటించారా లేదా అని పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ నివేదికలో మహిళల వైద్య ఫలితాలు ఎలా ఉన్నాయో గానీ, ఏదైనా ఐవీఎఫ్ కేంద్రం చట్టపరంగా బాధ్యత వహించాల్సి ఉందో గానీ నిర్ధారించలేదు. పోలీసులు మూడు కేసులు నమోదు చేసి, నిందితులపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 125, 143, 271, 272, 318(4), 61(2) మరియు 111 లతో పాటు, అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (రెగ్యులేషన్) యాక్ట్, 2021లోని సెక్షన్లు 33(2) మరియు 34 కింద కేసులు నమోదు చేశారు. వ్యక్తిగత భద్రతకు ప్రమాదం కలిగించే చర్యలు, అక్రమ రవాణా, మోసం, నేరపూరిత కుట్ర మరియు వ్యవస్థీకృత నేరం వంటి ఆరోపణలు ఇందులో ఉన్నాయి. దర్యాప్తు అధికారులు నిందితుల ఆర్థిక లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు మరియు ఇందులో ప్రమేయం ఉన్న ఇతరులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. పోలీసులు 23 ఐవీఎఫ్ కేంద్రాల పాత్రను మరియు ఆరోపించబడిన నియామకాలు, చికిత్స ఏర్పాట్లు సంతానలేమి నిబంధనలను ఉల్లంఘించాయా అనే విషయాన్ని కూడా ధృవీకరిస్తున్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి



-మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది

-సూర్యాపేటలో జిల్లా సబ్ జూనియర్ బాలుర కబడ్డీ సెలక్షన్స్

సూర్యాపేట: నవంబర్1(తెహల్ కా న్యూస్)

గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ క్రీడకు ఎనలేని ఆదరణ ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సబ్ జూనియర్ బాలుర కబడ్డీ సెలక్షన్స్ ను నిర్వహించారు. ఈ ఎంపికలను కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 12 నుంచి 14 వరకు వికారాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంటులో పాల్గొంటారని తెలిపారు.విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలో రాణించాలని అన్నారు.క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని అన్నారు.రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే జిల్లా టీం కొరకు 25 మంది క్రీడాకారులను ప్రత్యేక క్యాంపుకు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి, నామా నరసింహారావు, చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు ఎస్ కె.ఇమామ్,రవీందర్ రెడ్డి, రమేష్ బాబు, ఇంద్రారెడ్డి, కోటి,లక్ష్మినారాయణ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కెపిహెచ్‌బి కాలనీ రోడ్ నెంబర్ 2లో అయ్యప్ప స్వాముల అన్న సమారాధన ప్రారంభించిన : ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 1

కెపిహెచ్‌బి కాలనీ రోడ్ నెంబర్ 2 నందు అయ్యప్ప స్వాముల అన్న సమారాధన కార్యక్రమం ఆదివారం (01-11-2026) రోజున అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ మరియు సినీ నటులు శ్రీకాంత్, ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ అన్న సమారాధన కార్యక్రమం నేటి (01-11-2026) నుండి జనవరి 1, 2027 వరకు నిరంతరాయంగా కొనసాగనుంది. మొదటిరోజు సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ సౌజన్యంతో ఈ అన్న సమారాధన అందించడమే కాకుండా, స్వయంగా పాల్గొని స్వాములకు పవిత్ర భిక్షాటన (అన్నదానం) వడ్డించారు. అయ్యప్ప స్వాముల సేవలో పాల్గొనడం ఎంతో పవిత్రమైన బాధ్యత అని, స్వాముల ఆశీస్సులు సమాజ శ్రేయస్సుకు దోహదపడతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్, శ్రీనివాస గోవిందా, పాదం సూర్య, బండారి రమేష్, సుభాష్ స్థానిక నాయకులు అయ్యప్ప భక్తులు మరియు పెద్ద సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా రైతు సంఘం మహాసభలు విజయవంతం చేయండి: వైవి



సూర్యాపేట, నవంబర్ 1 (తెహల్ కా న్యూస్)

నవంబర్ 15 ,16 ,17 ,18 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు ఆల్ ఇండియా రైతు సంఘం 36వ మహాసభలు విజయవంతం చేయాలని ,రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు ఆదివారం మండలంలోని శ్రీరంగాపురం, చాకిరాల, రామాపురం, ఈకే పేట, తెల్లబెల్లి, గ్రామా ల్లో ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు ఈ మహాసభ లకు దేశవ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతున్నారని రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు , రైతు చట్టాలపై, కెమెరా రాష్ట్ర ప్రభుత్వ విధానాలు,చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించుకోనున్నారని, 15వ తారీఖున లక్ష మందితో భారీ ఊరేగింపు జరుగుతుందని, ఈ మహాసభల విజయవంతం చేసే ందుకు గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వీరాంజనేయులు తెలిపారు.

ఘనంగా నియో స్టార్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

-హాజరైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ మరియు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్, నవంబర్ 1:

నగరంలోని గాజులరా మారంలో నూతనంగా ఏర్పాటు చేసిన నియో స్టార్ హాస్పిటల్ ప్రారం భోత్సవం ఘనంగా జరి గింది. ముఖ్య అతిథులు గా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై ఆసుప త్రిని ప్రారంభించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబా టులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణులైన వైద్యులతో నియో స్టార్ హాస్పిటల్ ఏర్పాటు స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. నిపుణులైన వైద్యులతో మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



రామ్‌లీలా మైదానంలోఓట్ బచావోతో

-దేశ్ బచావో'సభకు చిగిరింత పారిజాత

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 1ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

ఢిల్లీ:ఏఐసీసీ,ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' భారీ ర్యాలీ,బహిరంగ సభకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరయ్యారు.జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం,రాజ్యాంగ విలువలు,ప్రజల ఓటు హక్కును పరిరక్షించేందుకు చేపట్టిన ఈ ఉద్యమం చారిత్రాత్మకమని పేర్కొన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ,ఎన్నికల వ్యవస్థల స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తోందని విమర్శించారు.ఓటు హక్కును,రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే దేశ ప్రజాస్వామ్యం సురక్షితంగా ఉంటుందని స్పష్టం చేశారు.నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల,నిరుద్యోగం,రైతాంగ సమస్యలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు.దేశంలో సామరస్యం, సమాఖ్య వ్యవస్థను కాపాడేందుకు ఇండియా కూటమి నాయకులు ఐక్యంగా పోరాడుతున్నారని తెలిపారు.రామ్‌లీలా మైదానానికి భారీగా తరలివచ్చిన ప్రజలే మార్పు కోసం సాగుతున్న ఉద్యమానికి



నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,నియోజకవర్గ ఇన్‌చార్జులు,జిల్లా కమిటీ నాయకులు, బ్లాక్,మండల,గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.


బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,38,970	10gms
22 kt	₹	1,27,300	10gms
SILVER	₹	1,85,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

నవంబర్ 15న నల్గొండలో జరిగే AIKS భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

తెహెల్కా న్యూస్ భువనగిరి 1-11-2026.

నవంబర్ 15 నుండి 18 వరకు నల్గొండ పట్టణంలో జరిగే ఏఐకే ఎస్ 36వ జాతీయ మహాసభలు సందర్భంగా నవంబర్ 15న లక్ష లాది మందితో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని ఈబహిరంగ సభ జయ ప్రదానికి రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆదివారం పట్టణం లోని 11వ వార్డ్ బొమ్మాయిపల్లి న్యూ టీచర్ కాలనీలలో ప్రచారం పాల్గొనిమహాసభ,బహిరంగ సభ ల జయప్రదం కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అను రాధ సిఐటీయు జిల్లా ఉపాధ్య క్షులుమాయ కృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తం గారైతాంగంఎదుర్కొం టున్న అనేక సమస్యలపై ఏఐకే ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జాతీయస్థాయి ఉద్యమా లను నిర్వహించడం జరిగిందనిఅన్నా రు.2014 తర్వాత దేశంలో అధి కారంలోకి వచ్చిన మోడీ ప్రభు



త్వం దేశంలో రైతుల ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరిస్తా మని చెప్పి వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టివేసే విధంగా తమ విధానాలను అను సరించిందన్నారు దేశంలో కార్పొ రేట్ శక్తులకు అనుకూలమైన వి ధానాలను అమలు చేస్తూ రైతు లను కూలీలుగా మారుస్తున్నార ని దేశానికి అన్నం పెట్టే రైతన్నల కు గిట్టుబాటు ధరను,సామాజిక భద్రతను కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించా రు.ఇప్పటికే దేశవ్యాప్తంగా అనేక పోరాటాలను నిర్వహించిన ఏఐ కేఎస్ మరిన్ని ఉద్యమాలను రూ పకల్పన చేసేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నైజాం ను దేశమ్మక్కులను తరిమికొట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల గడ్డైన నల్లగొండ మరో పోరాటాలకు వేదిక కాబోతుంద ని మరిన్ని రైతు ఉద్యమాలను నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించడం జరుగుతుంద ని తెలిపారు.ఈ మహాసభలను జయప్రదానికై రైతులు పెద్ద ఎత్తు న సహాయ సహకారాలు అందిం చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ కార్యదర్శి బందెల ఎల్ల య్య సిఐటీయు పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వనం రాజు పట్టణ మహిళా సంఘం కార్యద ర్శి కల్లూరి నాగమణి ఎస్ఎఫ్ఐ నాయకులు చింతల శివ రైతు నాయకులు వోల్దాస్ అంజయ్య పర్వత్ బాలకృష్ణ బండి రవి తది తరులు పాల్గొన్నారు.

ఓట్ బచావో దేశ్ బచావో సభలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మ న్ బర్రె జహంగీర్

తెహెల్కా న్యూస్ భువనగిరి 1-11-2026.

రాహుల్ గాంధీకి సంఘీభావంగా రాంలీలా మైదానంలో సీఎం రేవంత్ రెడ్డి తోకలిసి కాంగ్రెస్ శ్రేణుల గర్జన మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుప్రజాస్వా మ్య పరిరక్షణ,ఓటు హక్కు రక్ష ణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టి న 'ఓట్ బచా వో దేశ్ బచావో' ఉద్యమానికి మద్దతుగా ఢిల్లీలో ని రాంలీలా మైదానంలో నిర్వ హించిన భారీ బహిరంగ సభలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాహుల్ గాంధీకి సంఘీభావం ప్రకటించి ఓటు హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన ఉద్యమానికి తమ మద్ద తును తెలియజేస్తూ,ప్రజాస్వా మ్య పరిరక్షణ ఆవశ్యకతను భు వనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ వివరించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన నిర సన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణు లతో కలిసి నినాదాలు చేశారు. ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని,ప్రజా స్వామ్య వ్యవస్థలను బలహీన పరిచే చర్యలను సహించేది లేద ని నాయకులు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపో తున్నాయంటూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఓటర్ల హక్కులకు రక్షణ కల్పించాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ నాయకత్వంలో చేపట్టిన ఉద్యమానికి భువనగిరి కాంగ్రెస్ శ్రేణులు సంపూర్ణ మద్ద తు ప్రకటించాయి.



ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే పునాదని,ఆ పునాదిని కాపాడు కునేందుకు ఎంతటి పోరాటాని కైనా సిద్ధమని కాంగ్రెస్ నాయకు లు పేర్కొన్నారు. భువనగిరి నుంచి ఢిల్లీ వరకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు జాతీయ స్థాయి ఉద్యమంలో తమభాగస్వామ్యా న్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సి పల్ చైర్మన్ బర్రె జహంగీర్ కౌన్సిలర్,మంగ ప్రవీణ్ జిల్లాయువజన కాంగ్రెస్ అధ్యక్షులు,షేక్ మదర్ బబ్లూ, బొల్లపల్లి అశోక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

నూతన అంబర్‌పేట ఎస్‌హెచ్‌ఓ కొత్తపల్లి ముత్తుకు బీఆర్ఎస్ మైనారిటీ నాయకుల శుభాకాంక్షలు

అంబర్ పేట : నవంబర్ 01;

అంబర్‌పేట పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా బాధ్యతలు స్వీకరించిన కొత్తపల్లి ముత్తును అంబర్‌పేట బీఆర్ఎస్ మైనారిటీ విభాగం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ కొత్తపల్లి ముత్తు నాయకులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా పలకరిస్తూ వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీస్ శాఖకు సహకరిస్తూ ప్రజలకు, పోలీసులకు మధ్య సమన్వయాన్ని పెంపొందించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ మైనారిటీ విభాగం నాయకులు మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సామరస్యం కోసం పోలీస్ శాఖకు తమవంతు సహకారం



ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో జీవించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ అఫ్రోజ్ పటేల్, జనరల్ సెక్రటరీ మహమ్మద్ జాఫర్, సీనియర్ నాయకులు షేక్ రఫీక్ అహ్మద్, షేక్ షానూర్, సయ్యద్ యూసుఫ్ బాబా, మీర్జా ఆదిల్ బేగ్, యువజన నాయకుడు మహమ్మద్ అజర్, మహమ్మద్ జమీల్ (యాబా) తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మఇండ్ల నిర్మాణ భూమి పూజ నిర్వహించిన సర్పంచ్ బింగి అలివేలు మంగ

తెహెల్కా న్యూస్ భువనగిరి 1-11-2026.

గూడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈ రోజు పలసం బాలమణి నూతన ఇల్లు నిర్మాణమునకు ముగ్గు పోసి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్ ఉప సర్పంచ్ జానా సత్యనారా యణ పాలకవర్గ సభ్యులు రామి డి కుమార్ రెడ్డి అంకర్ల శ్రీనివాస్, దొనకొండ శ్రీరాములు,కసగోని అరుణ సత్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూర శ్రీనివాస్ గౌడ్ గ్రామ పెద్దలు కుశం గల దశరథ,అంకర్ల అశోక్,రాంప ల్లి శ్రీనివాస్ గౌడ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి



తెహెల్కా న్యూస్ భువనగిరి 1-11-2026.

